



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 17-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 289 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



- అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం లక్ష్యం
- నాడు-నేడు ద్వారా ప్రతి సర్కారు బడిలో 10 మార్పులు
- 'జగనన్న విద్యా కానుక' ప్రారంభించిన సీఎం జగన్

తూర్పుగోదావరి: కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా.. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనబడి నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి విడత కింద రూ.3,669 కోట్లతో సర్వాంగ సుందరంగా 15,715 ప్రభుత్వ స్కూళ్లను ఆధునీకరించారు. నేటి నుంచి పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సీఎం జగన్ సోమవారం వీటిని విద్యార్థులకు అంకితం చేశారు. తూర్పు గోదావరి జిల్లా పి.గన్నవరం జెడ్పీ హైస్కూల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "ఒక మంచి కార్యక్రమానికి ఈ రోజు శ్రీకారం చుట్టాం. నేడు మూడు కార్యక్రమాలు జరగనున్నాయి. మొదటిది ఈ రోజు నుంచి బడులు తెరుస్తుండగా.. మరో రెండు కార్యక్రమాలు జగనన్న విద్యా కానుక, నాడు నేడు రెండోదశ పాఠశాల పనులకు శ్రీకారం చుట్టడం. పిల్లల భవిష్యత్ దృష్ట్యా స్కూళ్లు తెరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రెండేళ్ల నుంచి విద్యార్థులు పాఠశాలకు దూరం అయ్యారు. డబ్ల్యూహెచ్ఓ,

తరువాయి 2లో..






### అభివృద్ధి పథకాల పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు

## త్వరిత గతిన పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున**



విశాఖపట్నం : జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాల పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు త్వరిత గతిన పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్ డబ్ల్యు ఎస్, డ్వామా, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు తమకు కేటాయించిన పనులపై అలసత్వం వహించకుండా భాద్యతగా పని చేయాలని లేని పక్షంలో వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జలజీవన్ మిషన్ ప్రోగ్రాంకు సంబందించి ఇంటింటికి కొళాయి కనెక్షన్ పనులను వేగవంతం చేయాలన్నారు. నాడు- నేడు పథకానికి సంబందించి మొదటి ఫేజ్ లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు , సమగ్ర శిక్ష పనులు, వై ఎస్ ఆర్ రూరల్, అర్బన్ క్లినిక్ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. డ్వామా కు సంబందించి పని దినాలను శత శాతం పూర్తి చేయాలని, జగనన్న కాలనీలలో రోడ్ల నిర్మాణాలు, ప్లాంటేషన్ తదితర పనులను శీఘ్రంగా చేయాలని ఎ .పి ఓ లు ఎప్పటి కప్పుడు తనిఖీలను నిర్వహించి లక్ష్యాలను సాధించాలన్నారు. పంచాయితీ రాజ్ పనులకు సంబందించి అన్ని సి.హెచ్ సి,

తరువాయి 2లో..

## రాష్ట్రంలో సువర్ణయుగం రాబోతుంది

**రాష్ట్ర పర్యాటకల శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**



మధురవాడ: జగనన్న పాలనలో రాష్ట్రంలో సువర్ణయుగం రాబోతుందని మంత్రి అవంతి అన్నారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి జీవీఎంసీ మేయర్, ఇతర ప్రముఖులు, జిల్లాస్థాయి అధికారులతో కలిసి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల ఆవరణలో మన బడి నాడు-నేడు రెండో విడత కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి అవంతి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్ట పునాదులు వేస్తూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని, అందులో భాగంగా మూడు దశల్లో 16 వేల కోట్ల రూపాయలతో 'మనబడి నాడు-నేడు' ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. నేడు చేపట్టిన రెండవ దశలో 16.368 పాఠశాలలో రూ. 4535 కోట్లతో మౌలిక వసతులు మెరుగుపరిచే కార్యక్రమాన్ని వరుసగా 2వ సంవత్సరం నిర్వహిస్తున్న 'జగనన్న విద్యా కానుక' కార్యక్రమం ద్వారా కొనసాగిస్తున్నారని తెలిపారు. అలాగే 1కోటి 29లక్షల రూపాయలతో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారంలో ఒకరోజు ఆటలు మరియు యోగా క్లాసులు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్య దీవెన కిట్లను అందజేశారు అలాగే కార్యక్రమానికి హాజరైన ప్రముఖులను మంత్రి సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు, ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మళ్ళా విజయ్ ప్రసాద్, నెడ్ క్యాప్ చైర్ పర్సన్ కె.కె.రాజు, వి.ఎమ్.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్ళా సుజాత, ఎమ్మార్వో ఆర్.నరసింహ మూర్తి, జోన్ 2 కమీషనర్ బొడ్డేపల్లి రాము, డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజబాబు, ప్రధానోపాదాయురాలు

తరువాయి 2లో..

## ఏపీలో నేడు భారీ వర్షాలు..

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనం ప్రభావంతో నేడు కోస్తాంధ్రలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తులశాఖ పేర్కొంది. తీరం వెంబడి గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. సముద్రం అలజడిగా ఉంటుందని.. రేపటి వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారుల సూచించారు.




### 24 గంటల్లో మత్స్యకారులకు

## రూ.5 లక్షల ఆర్థిక సాయం



వార్త 2లో..

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఉన్నత విద్యావంతులుగా విద్యార్థులు రాణించాలి**
**-వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్రాయూనివర్శిటీ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకుంటూ ఉన్నత విద్యావంతులుగా విద్యార్థులు రాణించాలని ఏయూ వీసీ ఆచార్య

తరువాయి 2లో..

## జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



ములగాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో చేపట్టే నాడు-నేడు రెండోదశ కార్యక్రమంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జివిఎంసి ఉన్నత పాఠశాల ప్రకాష్ నగర్ లో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ డాక్టర్ మళ్ళ విజయప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పేద వారి సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బల్ల. లక్ష్మణరావు, గుండపు. నాగేశ్వరరావు, పీ.వీ సురేష్ గారు, గల్లా. చిన్న, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ గౌతు లచ్చన్న 113వ జయంతి వేడుకలు



గాజువాక : 87వ వార్డ్ పరిధిలో గల కణితి శెట్టి బలిజ (యత) వీధిలో శ్రీ శ్రీ రధలమ్మా శెట్టి బలిజ కమిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న 113 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధితులుగా 87వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లా డుతూ గాంధీజీ తో కలిసి స్వాతంత్ర్యం కోసం పాటు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డ్ వైస్సార్సీపీ నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, గాలి ఆనంద్, బోండా గోవింద రాజులు, కమిటీ సభ్యులు గెద్దాడ రాంబాబు, పోతలా కృష్ణ,అంగటి నూకరాజు, గెద్దాడ అప్పారావు, పీతాని సూర్య నారా యణ, గడ్డదా నాగరాజు, గెద్దాడ చిన్నప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## 'డయల్ యువర్ కమిషనర్' మరియు ' స్పందన' కార్యక్రమములు నిర్వహించిన అదనపు కమిషనర్ ఎ.వి.రమణి



విశాఖపట్నం : డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంనకు 22 ఫోన్ కాల్స్, స్పందనలో 40 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనర్ ఎ. వి. రమణి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో రెండవ జోనుకు 01, మూడవ జోనుకు 01, నాలుగవ జోనుకు 05, అయిదవ జోనుకు 05, ఆరవ జోనుకు 05, ఎనిమిదవ జోనుకు 05, మొత్తము 22 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 40 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 09, మూడవ జోనుకు 03, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 03, ఆరవ జోనుకు 07, ఏడవ జోనుకు 01, ఎనిమిదవ జోనుకు 02, మెయిన్ ఆఫీసు నకు 11, మొత్తము 40 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమీషనర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసిదేవ రెడ్డి, డి.సి.(ఆర్) నల్లనయ్య, ఎ.డి.హెచ్. ఎం. దామోదర రావు, యు.సి.డి.(పి.డి.) వై. శ్రీనివాస రావు, సిటీ ప్లానర్ ప్రభాకర్, డి.సి.పి. నరేంద్ర రెడ్డి, పర్యవేక్షక ఇంజినీర్లు వినయ్ కుమార్, గణేష్ బాబు, వేణు గోపాల్, శివ ప్రసాద్ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో మత్స్యకారులకు రూ.5 లక్షల ఆర్ధిక సాయం

శ్రీకాకుళం: మత్స్యకారులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆయన బందరువానిపేట గ్రామానికి ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావుతో కలిసి వచ్చారు. పడవ బో ల్తా పడి మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాల ను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షలు మేర ఆర్థిక సాయం అందజేశారు. ప్రమాదం జరిగిన ఒక్క రోజులోనే ఆర్థిక సాయం అందించడంపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. మృతులు పుక్కళ్ల గన్నయ్య, పుక్కళ్ల గణేష్, రాయితీ సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు చెక్‌లను అందజేయడంతో పాటు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున నగ దు సాయం కూడా ఆ కుటుంబాలకు అందించారు.

మృతుల కుటుంబానికి వైఎస్సా ర్ ఫించను కానుక త్వరితగతిన మంజూరు చేయాల ని ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు సూచించారు. కార్యక్రమంలో తూర్పు కాపు చైర్మన్ మామిడి శ్రీకాంత్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షుడు కోనాడ నర్సింహులు, మత్స్యశాఖ జేడీ పీవీ శ్రీనివాసరావు, ఎఫ్‌డీఓ బగాది సురేష్‌కుమార్, మైలపల్లి జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**జిల్లాకి ఒక హార్బర్ మంజూరు**

రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో గల ప్రతి జిల్లాకు ఒక హార్బర్ మంజూరు చేసినట్లు మంత్రి అప్పలరాజు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు బుడగట్లపాలేంకు మంజూరు చేశామని, త్వరలోనే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. మంచినీళ్లపేట వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే హార్బర్‌గా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. మిగిలిన జిల్లాల్లో కూడా పనులు జరుగుతున్నాయని తెలిపారు. బందరువానిపేట లేదా కళింగపట్నం, ఇద్దివానిపాలేం, ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రాళ్లపేటకు ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి నిపుణుల కమిటీ పర్యటన జరిగిందన్నారు. హార్బర్‌లు లేదా ఫ్లోటింగ్ జె ట్టీల నిర్మాణం తర్వాత అత్యాధునిక బోట్లు మంజూరు చేసి మత్స్య సంపద దొరికేలా ప్రణాళిక వేస్తున్నామని వెల్లడించారు.



జివిఎంసి 91 వ వార్డు బాజిజంక్సన్ 472 సచివాలయంలో కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ని పరిశీలిష్తున్న వార్డు కార్పోరేటర్ కుంచెజోత్సన

## ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిత్యవసర సరుకులు పంపిణీ



గాజువాక : కరోనా కాలంలో ఇబ్బందులు పడుతున్న ప్రైవైట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఆదుకునేందుకు కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ముందుకు రావడం గొప్ప విషయ మని రాష్ట్ర శిష్టకరణాల అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎన్ కె.మహంతి అన్నారు. కూర్మన్న పాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సోమవారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూర్మన్నపాలెం అసోసియేషన్ వివిధ అసోసియే షన్లకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విద్య, వైద్యం విషయంలో పేదలను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. శిష్టకరణాల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరు ఐక్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఓబీసీ సాధన కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కూర్మన్నపాలెం అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి గంగవరం గోపి, డి.సత్యారావు, ఉర్లం ప్రసాద్, మానపురం భాస్కరరావు, శేఖర మంత్రి శ్రీనివాసరావు, బిఆర్.శ్రీనివాస పట్నాయక్, బివీఎన్.కృష్ణ, పట్నాయక్ రాజేశ్వర రావు, డి.కృష్ణ, బాబు పట్నాయక్, రామచంద్రరావు, మౌళి, కిషోర్, జి.నాగేశ్వరరావు, ప్రభా కర్, కల్యాణి, వంశీ పాల్గొన్నారు.

## పూడిమడక, తంతడి తీరం మధ్యలో మృతదేహం

అచ్యుతాపురం : మండలంలో దుప్పితూరు గ్రామానికి చెందిన యువకుడు పట్టుగర్ల శ్యామ్ పూడిమడక శివారు తీరంలో సముద్రంలో స్నానం చేస్తుండగా అలల తాకిడికి గల్లంతై మృతి చెందినట్లు ఎస్ ఐ ఉపేంద్ర తెలిపారు . గల్లంతైన యువకుని మృతదేహం సోమవారం పూడిమడక ,తంతడి తీరం మధ్యలో మృతదేహం కొట్టికొచ్చినట్లు తెలిపారు . ఆదివారం తమ బంధువుల పిల్లలతో కలిసి సముద్రంలో స్నానం చేస్తుండగా అలల తాకిడికి గల్లంతైనట్లు మృతుడు తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు .

## బలుసుతిప్ప లో కత్తులతో దాడులు రక్తపు మడుగులో యువకుడు

కాట్రనికోన(తూర్పుగోదావరి జిల్లా) : కాట్రేనికోన మండలం సమస్యాత్మక గ్రామమైన బలుసుతిప్ప లో కత్తి పోట్లు అలజడిరేగింది.ఇద్దరు వ్యక్తులు మధ్య వివాదం పెద్దదైమరొకరు కత్తి పోట్లకు గురైన పరిస్థితి ని తీసుకొచ్చింది. వివరాల్లోకి వెళితే బలుసుతిప్ప గ్రామానికి చెందిన మల్లాడి గంగాధర్ కుమారుడు నాని అలియాస్ స్వామి కి కోలా నాగూర్ కుమారుడు వీరనారాయణల మద్య ఆదివారం సాయంత్రం ఫాస్ట్ ఫుడ్ వద్ద ఘర్షణ జరిగింది. స్థానికులు ఇద్దరికీ సర్ధిచెప్పి పంపివేసారు.పీకలదాకా మద్యం సేవించిన నాని ఇంటికెళ్ళి కత్తి తీసుకొని వీరనారాయణ చిన్నాన్న సురేష్ వద్దకు వచ్చి ఆరాతీసాడు.ఇంతలో కత్తితో సురేష్ ను స్వామి పొడిచాడు. దీంతో సురేష్ కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానికులు వచ్చి స్వామి ని పట్టుకుని కరెంట్ స్థంబానికి కట్టేశారు.పోలీసులకు సమాచారం అందించారు.

మొదటి పేజీ తరువాయి

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఐసీఎంఆర్ సూచనల మేరకు బడులు తెరిచాం. కోవిడ్ పాజిటివిటీ రేటు 10 శాతం కన్నా తక్కువగా ఉన్న.. గ్రామ సచివాలయాలు యూనిట్‌గా తీసుకుని స్కూళ్లను ప్రారంభించాం. కోవిడ్ ప్రొటోకాల్స్ పాటిస్తూ పాఠశాలలను ప్రారంభించాం. టీచర్లు అందరికి టీకాలిచ్చాం" అని తెలిపారు.

**విద్యా కానుక..**

"పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా నిర్ణయం తీసుకున్నాం. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక' ఇస్తు?న్నాం. దీనిలో భాగంగా 47.32 లక్షల మంది విద్యార్థులకు 731.30 కోట్లతో 'జగనన్న విద్యాకానుక' ఇస్తున్నాం. విద్యాకానుకలో ఒకవైపు తెలుగు, మరో వైపు ఇంగ్లీష్ భాషల్లో ఉన్న బై లింగువల్ టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, డిక్షనరీ ఇస్తున్నాం. ఐదో తరగతి వరకు విద్యార్థులకు అర్థమయ్యేలా బొమ్మలతో ఇంగ్లీష్ డిక్షనరీ ఇస్తున్నాం" అని తెలిపారు.

**నాడు-నేడుతో మార్పులివే..**

"నాడు-నేడుతో తొలి దశలో 3,669 కోట్లతో 15,715 పాఠశాలల అభివృద్ధి చేశాం. నేడు రెండో విడత నాడు నేడు పనులకు శ్రీకారం చుట్టాం. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతున్నాం. నాడు-నేడు ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో 10 మార్పులు చేస్తున్నాం. వాటిలో భాగంగా స్కూళ్లలో ఫర్నిచర్, నీటివసతి, రక్షిత తాగునీరు, పెయింటింగ్స్.. గ్రీన్ చాక్ బోర్డ్, ఇంగ్లీష్ ల్యాబ్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, ప్రహరీ గోడ, వంటగది వంటి వసతులు కల్పించాం. నాడు-నేడుతో ప్రతి స్కూల్‌లో ఇంగ్లీష్ ల్యాబ్ కూడా తీసుకొచ్చాం" అని సీఎం జగన్ తెలిపారు.

**విద్యా వ్యవస్థ 6 విభాగాలు..**

"నాడు-నేడుతో అంగన్‌వాడీలను కూడా అభివృద్ధి చేశాం. నాడు-నేడుతో 57వేల స్కూళ్ల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యా వ్యవస్థ ఆరు విభాగాలుగా మారబోతుంది. శాటిలైట్ ఫౌండేషన్ బడులుగా మారనున్న పూర్వ ప్రాథమిక విద్య 1, 2 పి.పి(ప్రీప్రైమరీ)... 1, 2 పీపీతో పాటు ఒకటి, రెండు తరగతులుంటే ఫౌండేషన్.. ఒకటి నుంచి 5 తరగతులు ఉంటే ఫౌండేషన్ ప్లస్.. 3 నుంచి 8వ తరగతి వరకు ఉంటే ప్రీ హైస్కూళ్లు.. 3 నుంచి 10వ తరగతి వరకు ఉంటే ఉన్నత పాఠశాలలు.. 3 నుంచి 12 వరకు ఉంటే హైస్కూల్ ప్లస్‌గా మార్పు చేశాం" అని సీఎం జగన్ తెలిపారు.

"ఒక్కో సబ్జెక్ట్‌కు ఒక టీచర్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. గత రెండేళ్లతో పోల్చితే స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రెండేళ్లలోనే రూ.32,714 కోట్లు ఖర్చు చేశాం. పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువే" అన్నారు సీఎం జగన్.

## రాష్ట్రంలో సువర్ణయుగం రాబోతుంది



జయప్రద, 5,6,7,8 వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, ముత్తంశెట్టి ప్రియాంక, పిళ్ళా మంగమ్మ, లొడగల అప్పారావు, 6,7,8 వార్డుల వైయస్సార్సీపి అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, లొడగల రామ్మోహన్, గాదె రోసి రెడ్డి, 5వ వార్డు మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, పిళ్ళా సత్యనారాయణ, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కురిటి లోహిత్, మొల్లి లక్ష్మణరావు, పిళ్ళా వెంకటరావు, వంకాయల మారుతి ప్రసాద్, కిలాన పొలినాయుడు, మల్లువలస జగదీశ్వర రావు, ముదుండి రాజేశ్వరి, వరలక్ష్మి, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, రమణబాబు, పోతిన ప్రసాద్, చేకూరి రజని, అప్పన్న, అల్లాడ లింగేశ్వరరావు, మొజ్జాడ రమణమూర్తి, కృష్ణ మూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, నూకవరపు బాబ్జి, బగాది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాల పనులను నిర్ధేశించిన లక్ష్యాల మేరకు త్వరితగతిన పూర్తి చేయండి

పి హెచ్ సి ల నిర్మాణాలకు సంబందించి ఖర్చు అయిన బిల్లులను అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశాలైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాల ను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదే విదంగా డిజిటల్ లైబ్రేరీల పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. నిర్మాణం పూర్తి అయిన అంగన్వాడి భవనాలను వెంటనే అప్పచెప్పాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుండి జి.వి.ఎం .సి కమిషనర్ డా. జి.సృజన , ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి శాఖల ఎస్ ఇ లు, డ్వామా, మెప్మా పిడిలు , సమగ్ర శిక్ష, ఎల్ డి ఎంలు తదితర అధికారులు హాజరవ్వగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల కృష్ణ, మండల అధికారులు హాజరయ్యారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏయూ తెలుగు మాధ్యమం విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో పాఠశాల విద్యా నుంచి ఉన్నత విద్య వరకు పూర్తి బాధ్యతను ప్రభుత్వం భరిస్తోందన్నారు.ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి రాష్ట్రంలో ప్రతీ కుటుంబం నుంచి విద్యావంతులు తయారు కావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వంటి పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు.పాఠశాల విద్యను బలోపేతం చేసే విధంగా నాడు - నేడు పథకంతో పాఠశాలల స్వరూపాన్ని మార్చివేస్తున్నారన్నారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించడం, పుస్తకాలు, బ్యాగ్‌లు, యూనిఫారం, బూట్లు వంటి విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు.

ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ విద్యార్థులకు జగన్న విద్యా కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సలోమి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుష్ కార్ట్ లోని చెత్తను నేరుగా వాహనంలో వేయండి

### - జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి.సన్యాసిరావు

విశాఖపట్నం : పుష్ కార్ట్ లోని చెత్తను నేరుగా చెత్త తరలించే వాహనంలోకి వేయాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు శానిటరీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 6వ జోన్, 87వ వార్డు పరిధిలోని వడ్లపూడి, చాకలి పేట, పాత వడ్లపూడి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భాగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పుష్ కార్టుతో సేకరించిన చెత్తను నేరుగా చెత్త తరలించే వాహనంలో వేయాలని, చెత్త తరలించే వాహనాలు ప్రతీ రోజు మూడు ట్రిప్పులు తిరిగేలా చూడాలని, చెత్త తరలించే విషయంలో అలసత్వం ప్రదర్శించ రాదని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

పారిశుధ్య కార్మికుల బయోమెట్రిక్ హాజరు అయిన వెంటనే ప్రధాన రోడ్లను శుభ్రం చేయాలని అనంతరం, డోర్ టు డోర్ చెత్త సేకరించి, కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు.

ఎవరికి నిర్దేశించిన పనిని వారిచేతనే చేయించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చూడాలని, ప్రతి దుకాణం ముందు మూడు రంగుల చెత్తబుట్టలు ఉండాలని, చెత్తబుట్టలు పెట్టని దుకాణాలకు, అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశించారు.



# పాడేరు ఆధార్ కేంద్రాల్లో ముప్పతిప్పలు పడుతున్న ఆదివాసులు

- ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న ఆదివాసులు - టెక్నికల్ ప్రాబ్లం ఉందని చేతులెత్తేస్తున్నా ఆధార్ సిబ్బంది

- ఆదివాసీ ప్రాంత సచివాలయ పరిధిలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి - సీపీఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్






పాడేరు : విశాఖ ఆదివాసి ప్రాంతంలో ఆధార్ కేంద్రాల చుట్టూ ఆదివాసుల ప్రదర్శనలు చేస్తూ, చెప్పులరిగేలా తిరుగుతున్న ఆధార్ టెక్నికల్ ప్రాబ్లం ఉందని, చేతులెత్తేస్తున్నారు. ఆధార్ సిబ్బంది. తక్షణమే ఆదివాసి ప్రాంత సచివాలయం పరిధిలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ : కరోనా థర్డ్ వే నేపథ్యంలో పిల్లలు పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలు చెందుతున్నప్పుడు . పిల్లలు, తల్లిదండ్రులు ఆధార్ ఈ కేవైసీ ఈ నెల 20వ తేదీ లోపు చేసుకోవాలని, లేనిపక్షంలో మీ రేసన్ కోటా బియ్యం ఆపేస్తామని, అధికారులు పిల్లల తల్లిదండ్రులకు హుకుం జారీ చేయడంతో, వ్యవసాయ పనులు మానుకొని చంటి పిల్లల తో రోజు పాడేరు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్న , తీరా ఆధార్ కేంద్రం లో వచ్చే సరికి, టెక్నికల్ ప్రాబ్లం ఉందని చేతులు లెతేస్తున్నారని, తక్షణమే మండల కేంద్రాల ఆయా సచివాలయ పరిధిలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆధార్ సేవలందించాలని, వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మనోజ్ కుమార్, కిరణ్, పిల్లలు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పైన పేర్కొన్న సమస్యపై పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్‌కి ఫోన్లో ఫిర్యాదు చేయగా స్పందించిన సబ్ కలెక్టర్ వెంటనే స్టేట్ బ్యాంకు వారితో మాట్లాడి ఆధార్ సేవలు అందిస్తామని పాడేరు మండల పరిషత్ ఆఫీసులో మరో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తామని సబ్ కలెక్టర్ ఆదేశాలతో పాడేరు తాసిల్దార్ వారి సిబ్బంది ఆర్ ఐ జోగారావు మరియు వారి సిబ్బంది ఆధార్ కేంద్రం లో పరిశీలిం చడం జరిగింది. హామీ ఇవ్వడం జరిగింది.

# నాడు-నేడు ప్రారంభించి జగనన్న విద్యాకానుకను పంపిణీ చేసిన 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు



విశాఖపట్నం : విశాఖ దక్షిణ పరిధిలో సోమవారం 29వార్డ్ దండుబజార్ ఎం.వి.డి హై స్కూల్ లో నాడు-నేడు స్కూల్ ని ప్రారంభించి అనంతరం విద్యారి, విద్యార్థిని లకు జగనన్న విద్యా కానుక లో భాగంగా విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేయడం జరిగింది.అలాగే కన్నయ్యపేట లో గల సి.ఎం.ర్ హై స్కూల్ ని కూడా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అందజేసే రెండవ విడత జగనన్న విద్యాకానుక'' కిట్లలో భాగంగా 3 జతల యూనిఫారం, షూ, 2 జతల సాక్సులు, బెల్టు, స్కూల్ బాగ్, బై లింగువల్ పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్కులు, నోట్ బుక్ లతో పాటు ఈసారి అదనంగా ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ ను పంపిణీ చేసిన ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డికి కృత జ్ఞతలు తెలియజేసారు.

రాష్ట్రంలో సుమారుగా 25,000వేల కోట్ల రూపాయలు వెచ్చించి మెరుగైన విద్య కోసం అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, ఫీజ్ రేయింబర్స్ మెంట్, ఇంగ్లీష్ విద్య, నాడు-నేడు, గోరు ముద్ద, నీ కంటి వెలుగు, ప్రభుత్వం పాఠశాలలో నాడు-నేడు పనుల ద్వారా అద్భుతంగా తీర్చి దిద్దటం వలన ఒక్క ఈ ఏ.వి.ఎన్ హై స్కూల్ లో స్కూల్ పునఃప్రారంభం కాకముందే 80 అడ్మిషన్స్ వచ్చాయంటే కారణం, ప్రైవేట్ విద్యా సంస్థ లు మించిన సదుపాయాలు రాష్ట్రం లో అన్నీ ప్రభుత్వ స్కూల్స్ లో కల్పించటం ద్వారా అని కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు స్కూల్ టీచర్స్, స్కూల్ కమిటీ, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ తో పాటు స్థానిక నాయకులు కండిపల్లి సతీష్ కుమార్,చొల్లంగి శేఖర్, పల్లా రాదా లక్మి,,సారిపల్లి వెంకటరమణ, ఒమ్మి కిషోర్, బుల్లెట్ రవి,మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైకాపా పార్టీ కార్యాలయంలో జెండా ఎగుర వేసిన రాష్ట్ర పర్యటకు శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : మహాత్మాగాంధీ తో పాటు మరెంతో మంది ప్రాణాలను జీవితాలను త్యాగం చేయడం వలన దేశానికి స్వాతంత్ర్య వచ్చిందని రాష్ట్ర పర్యటకు శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు.స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో. అదికారులు వైకాపా నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు, ఎస్ కరుణాకర్ రెడ్డి,ఎ. రామునాయుడు, డి ఏడుకొండబాబు, వాసుపల్లి కొండబాబు, అల్లిపిల్లి నర్సింగరావు, ఆర్ ప్రభాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.అలాగే భీమిలి మండలం సింగనబంద సచివాలయంలో: జిల్లా పశుగణాభివృద్ధి అధికారి గాడు వెంకటప్పడు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి వర్కింగ్ ప్రెసిడెంట్ గాడు శ్రీను, గాడు. తాతి నాయుడు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యతత్వం పెంపొందించుకోవాలి

-వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఎఫ్‌డిపిలో ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

మనసును చైతన్యవంతగా ఉంచడం అలవాటు చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ యోగా కేంద్రం, ఏఐసిటిఇ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం 'డెవలపింగ్ కాన్షియస్‌నెస్'ను ఆయన ఆన్‌లైన్ విధానంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మనసును చైతన్యవంతంగా ఉంచడం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. వాస్తవిక జీవితాన్ని తెలుసుకునే ప్రయత్నం ప్రతీ వ్యక్తి చేయాలని సూచించారు. ప్రతీనెల ఇటువంటి సదస్సులను నిర్వహించాలని నిర్వాహకులను సూచించారు. విశిష్ట అతిధి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి.రాధాక్రిష్ణ మాట్లాడుతూ గురువు ఆధ్యాత్మిక మార్గదర్శిగా నిలుస్తారన్నారు. భారత దేశంలో అత్యధిక విద్యాసంస్థలు, విద్యార్థులను కలిగి ఉందన్నారు.వత్తిడి రహిత జీవనం అలవరచు కోవాలన్నారు. వృతి జీవితాన్ని, వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. ధ్యానం చేయడం, అంతర్గత చైతన్య శక్తిని జాగృతం చేయడం అవసరమన్నారు. కోపాన్ని నియంత్రించడం, ఆరోగ్యకర, ఆనందకర జీవనం కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో యోగ కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు తదితరులు ప్రసంగిచారు.

## మట్టపల్లి హనుమంతు రావు జన్మదినోత్సవం సందర్భంగా.. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థలో... పలు సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం : 'విశాఖ అన్నదాత' మట్టపల్లి చలమయ్య తనయుడు మట్టపల్లి హనుమంతు రావు జన్మదినోత్సవం సందర్భంగా.. విశాఖ, వన్టౌన్లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థలో..పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.వృద్ధులకు, అనాథలకు..నూతన వస్త్రాలు,పండ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నార్తులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ.. విశాఖ అన్నదాత మట్టపల్లి చలమయ్య ఎందరో అభాగ్యులకు అన్నం పెట్టిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లోనే ఆయన కుమారుడు హనుమంతరావు కూడా నడవడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.. వివేకానంద సంస్థకు వారు ఎంతగానో సహాయ సహకారాలు అందజేస్తున్నారని కొనియాడారు.దొడ్డ సత్యనారాయణ, అల్లు మల్లు, సోంబాబు, పోలవరపు అప్పలకొండ, ఇల్ల రాజు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.



## వైకాపా బలోపేతానికి కృషి చేసిన వారికి తగిన గుర్తింపు



గాజువాక : వైకాపా బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి తెలిపారు. గాజువాక వైకాపా మహిళా విభాగం నాయకురాలు ఒమ్మి ఈశ్వరి జన్మదిన వేడు కలలో తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒమ్మి ఈశ్వరి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

ఆమె పార్టీకి చేస్తున్న సేవలను కొనియాడారు. ఆమె నిండు నూరేళ్ళు ఆయు రా రోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవిం చాలని భగవంతుడుని ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు తిప్పల వంశి రెడ్డి, మహిళా విభాగం నాయకు రాలు రోజా రాణి, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

జగనన్న విద్యాకానుక పంపిణీలో సర్పంచ్ పల్లా




పరవాడ : జనసంక్షేమమే జగనన్న ప్రభుత్వం ఏకైక లక్ష్యమనీ పెదముషిడివాడ సర్పంచ్ పల్లా నాగమణి అన్నారు. అమె సోమవారము పెద ముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జగనన్న విద్యాకానుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమె చేతులుమీదగా విద్యార్థినీ, విద్యార్దులుకు జగనన్న విద్యాకానుక పంపిణ చేశారు. అనంతరము అమెమాట్లడుతూ నిరుపేద విద్యార్దులుకు జగనన్న విద్యాకానుక ఒక్క గొప్ప వరమనీ అన్నారు. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వపాఠశాలలు ఉండాలిఅనేదే సర్కార్ యొక్క ముఖ్య లక్ష్యముఅని అన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకోని గొప్ప విద్యావంతులుగా పేరుతెచ్చుకోవాలి అని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లా అప్పారావు (కబడ్డీ), ఒమ్మి అర్జున్, కలవలపల్లి సత్య నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి



విశాఖపట్నం : ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు సర్దార్ గౌతు లచ్చన్న 112 వ జయంతిని శ్రీ శయన సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట వాసుదేవరావు అధ్యక్షతన జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న లచ్చన్న విగ్రహం వద్ద సోమవారం ఘనంగా జరిగాయి.ముందుగా గౌతు లచ్చన్న విగ్రహానికి తోట వాసుదేవరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తోట వాసుదేవ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుల సహకారంతో అప్పట్లో జిల్లా కోర్టు ఎదురుగా,గ్రీన్ పార్క్ రోడ్డులో గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారిని ఎదిరించి ఎన్నోసార్లు జైలు కెళ్ళిన ధీశాలి లచ్చన్న అన్నారు. ఓ దశలో మిత్రునికోసం పార్లమెంటు స్థానానికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడు గౌతు లచ్చన్న అన్నారు.విశాఖపట్నంలో లచ్చన్న పేరిట స్మారక పార్కును, స్థూపంను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకొని నగరంలో 100అడుగుల లచ్చన్న విగ్రహాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. వెంకట్, పి.నాగేశ్వర రావు, జి.చిట్టిబాబు, కాంగ్రెస్ నాయకులు జగన్, సుధాకర్, కె.బరిదేశీ, టి. హరిశంకర్, డి.భాస్కర్, విశాఖ శ్రీశయన సంక్షేమ సేవ సంఘం అధ్యక్షులు మరియు సంఘం సభ్యులు తోట వాసుదేవరావు, ఫైల్ నాగేశ్వర రావు, జలుమూరి చిట్టిబాబు, ధోంపక భాస్కర రావు, తోట హరిశంకర్, బోగది వెంకటి. బొంగు రాజారావుర, బీసీ నాయకులు పాల్గొన డం జరిగినది.

## జిల్లా శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ కందుల నాగరాజుకు ఘన సన్మానం



విశాఖపట్నం : జిల్లా శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.

విశాఖపట్నం జిల్లా శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో జరిగిన వేడుకల్లో .. స్థానిక కార్పొరేటర్ కందుల నాగరాజు ను ఘనంగా సత్కరించారు.

వక్తలు నాగరాజు సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ అనూషా పట్నాయక్, రాష్ట్ర శిష్టకరణ సంఘము అధ్య క్షులు ఎస్. ఎన్. కే. మహంతి, ప్రధాన కార్యదర్శి ఏ. చంద్రమౌళి, కోశాధికారి బి. వి. ఎన్. పాత్రో, జిల్లా సంఘం కోశాధికారి డి. హరనాథ్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## స్కూల్ క్లస్టర్‌తో నాణ్యమైన విద్య

విద్యార్థుల చేరిక (ఎన్‌రోల్‌మెంట్) అనే సవాల్‌ను దేశంలో పాఠశాల విద్య ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో పాఠశాల విద్య క్షీణదిశగా పయనిస్తున్నది. చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, చేరిక సగానికి పడిపోయింది. ఇలా తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను సాధారణంగా తక్కువ ఎన్‌రోల్‌మెంట్ ఉన్న స్కూల్స్‌గా పరిగణిస్తున్నారు. ఇవి సాధారణంగా ఏకోపాధ్యాయ పాఠశాలలై ఉంటున్నాయి. ఈ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుడు అనేక బోధనేతర పనులతోపాటు, పాఠశాలలో ఉన్న తరగతులకు అన్ని సబ్జెక్టులు చెప్పాల్సి వస్తున్నది. దీనికి పరిష్కారం స్కూల్ క్లస్టర్ విధానమే అసలైన పరిష్కారం.

బోధన, బోధనేతర కార్యాచరణద్వారా విద్యార్థులు సమగ్రాభివృద్ధి సాధించేటట్లు చూడటమే విద్య అంతిమ లక్ష్యం. 1988 నుం చి విధాన పరంగా సెకండరీ స్కూల్ లెవల్ నుంచి వృత్తివిద్యకు ప్రాధాన్యమిచ్చారు. కానీ క్షేత్రస్థాయి పరిస్థితి ఏమంటే.. చాలా పాఠశాలలు కనీస సౌకర్యాల లేమి, వనరుల కొరతతో సతమతమవుతున్నాయి. ఆర్థిక వనరులే కాకుండా, మానవ వనరులు అంటే సరియైన ఉపాధ్యాయులు లేని పరిస్థితి కూడా ఉంటున్నది. ఇక చిత్రకళ, గేమ్స్-స్పోర్ట్స్, సంగీతం, క్రాఫ్ట్ లాంటి వాటి గురించి చెప్పేదేముంటుంది? వీటన్నింటికీ భౌతిక అవసరాలు ఆట వస్తువులు, గ్రంథాలయం, ప్రయోగశాల లాంటివి చాలా పాఠశాలల్లో అందుబాటులో లేవు. కొన్నిబడుల్లో ఇవి ఏదో మేర ఉన్నా.. వాటిని వినియోగంలోకి తెచ్చే విధంగా సక్రమ నిర్వహణ ఉండటం లేదు. ఇలాంటి సమస్యలన్నీ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవరోధాలుగా ఉన్నాయి.

ఈ నేపథ్యంలోనే '2020- నూతన విద్యా విధానం' (ఎన్‌ఈపీ) సిఫారసుల్లో పాఠశాల విద్యకు సంబంధించి 'స్కూల్ కాంప్లెక్స్' లేదా 'స్కూల్ క్లస్టర్' విధానం గురించి నొక్కి చెప్పింది. ఈ విధానంలో సమీప పాఠశాలలను ఒక క్లస్టర్ లేదా గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. నిజానికి ఇది కొత్తదేమీ కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ హయాంలోనే ఈ విధానాన్ని అనుసరించారు. స్వాతంత్ర్యానంతరం 1960లో కొఠారి కమిషన్ కూడా దీన్నే సూచించింది. ఈ క్లస్టర్ విధానాన్నే 1970ల్లో ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియాల్లో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో అమలు చేశారు. సమీప పాఠశాలలను కలిపి ఒక 'కోర్ స్కూల్'గా ఏర్పడటాన్నే స్కూల్ క్లస్టర్ అనొచ్చని యునెస్కో దీన్ని నిర్వచించింది. ఒకే భౌగోళిక పరిసరాల్లో ఉన్న పాఠశాలలను ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేస్తారు. వాటికి అవసరమైన భౌతిక, మానవ, ఆర్థిక వనరులను వినియోగించుకునేందుకు వీలుగా క్లస్టర్‌లుగా ఏర్పాటు చేస్తారు. దీంతో అవి నిర్వహణతో పాటు, ఉపాధ్యాయులను మార్చుకోవటంతో పాటు వనరులను పంచుకొంటాయి. వనరుల లేమి పరిస్థితుల్లో ఈ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈ విధానం ఫలితంగా.. ఉపాధ్యాయులను ఒక పాఠశాల నుంచి అవసరమైన మరో పాఠశాలకు వినియోగించుకోవటం, బోధనా ఉపకరణాలు పంచుకోవటం.. ఓ క్లస్టర్‌లో ఉన్న పాఠశాలలు సమిష్టిగా చేస్తాయి. దీని ద్వారా నిర్వహణాపరమైన సమస్యలను అధిగమించటమే కాకుం డా.. బోధనా పరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవటం, అభివృద్ధి చేసుకోవటం జరుగుతుంది. ఈ విధంగా ఒక ప్రాంతంలోని విద్యానైపుణ్యాలకు క్లస్టర్ కేంద్రంగా ఉపకరిస్తుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పడిపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఏకీకృతం చేయటం, హేతుబద్ధీ కరించటం అనే విధానాన్ని అనుసరిస్తున్నాయి. తద్వారా ప్రాథమిక స్థాయిలో పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటం ప్రధాన కర్తవ్యంగా వ్యవహరిస్తు న్నాయి. పాఠశాలవిద్య వికేంద్రీకరణ ద్వారా వనరుల సమీకరణ, నైపుణ్యాలు పంచుకోవటం, సమర్థంగా వినియోగించు కోవటం లాంటివి సుసాధ్యం అవుతాయి.

విద్యార్థుల బహుముఖ ప్రజ్ఞ, క్రమశిక్షణ, సమగ్రాభివృద్ధి గురించి నూతన విద్యావిధానం-2020 నొక్కి చెప్పింది. దాంతో పాటు విద్యార్థుల ప్రత్యేక ప్రజ్ఞను గుర్తించి అభివృద్ధి చేయటానికి ప్రాధాన్యమిచ్చింది. విద్యాబోధన విద్యార్థి కేంద్రంగా సాగే ఓ సమగ్ర కార్యాచరణగా ఉండాలని అభిలషించారు. భాషా నైపుణ్యాలతో పాటు, గణితం, పరిసరాల విజానం గురించి బోధించటానికి తగువిధంగా టీచర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. అలాగే విద్యాసంస్థలు ఆయా సంస్థల్లో మానసిక నిపుణులు, సంఘసేవా కార్యకర్తల సహకారంతో విద్యార్థులు సమున్నతంగా ఎదిగే విధంగా కృషిచేయాల్సి ఉన్నది.

పరిమితమైన ప్రభుత్వ వనరుల నేపథ్యంలో పాఠశాలలకు అవసరమైన వసతులు, వనరుల కల్పన అసాధ్యంగా మారింది. ఈ పరిస్థితుల్లోనే స్కూల్ క్లస్టర్ విధానం ఎంతో ఉపయుక్తంగా మారింది. దీని ద్వారా అదనపు ఆర్థిక వనరుల అవసరం లేకుండానే సమస్యలను అధిగమించవచ్చు. ఉదాహరణకు.. ఒక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడిని అవసరమైన పాఠశాలకు వినియోగించుకోవటం ద్వారా ఆర్థిక భారం సమస్యను పరిష్కరించుకోవచ్చు. అలాగే ఇతర ఉపాధ్యాయులను కూడా అవసరమైన చోట సద్వినియోగ పర్చుకొని విద్యార్థుల అవసరాలను తీరుస్తూ సమగ్రాభివృద్ధికి తోడ్పడవచ్చు.



వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు. ఈ కార్యక్రమంలో జివియంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, యువ నటుడు దీపక్ సరోజ్ పాల్గొన్నారు.



పలాస ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతోపాటు మధ్యాహ్నన భోజన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేసిన రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్సశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.

## విశాఖపట్నం పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ కు స్వగ్రామంలో ఘనస్వాగతం



జలుమూరు : విశాఖపట్టణం వైఎస్సార్సీపీ పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుని గా నియమితులైన కరణం కృష్ణారావు కి శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం తన స్వగ్రామం కత్తిరి వాణిపేట లో ఘన స్వాగతం పలికి గ్రామ పెద్దలు మరియు యూత్ మెంబర్స్ తరుపున ఘనంగా సన్మానం చేయడమైనది.

## జగనన్న విద్యా కానుక కిట్ పంపిణీ వి ధానాన్ని పరిశీలించిన

### విశాఖపట్నం ప్రాంతీయ సంచాలకులు జ్యోతి కుమారి

భీమునిపట్నం : స్థానిక మున్సిపల్ హైస్కూల్ లో జగనన్న విద్యా కానుక కిట్ పంపిణీ విధానాన్ని విశాఖపట్నం ప్రాంతీయ సంచాలకులు యం జ్యోతి కుమారి సోమ వారం పర్యవేక్షించారు. పంపిణీ విధానం గురించి హెచ్ ఎం చిట్టి సింహాచలం ని వివరాలు అడిగారు. తర్వాత మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించారు .తరగతులలో భౌతిక ద్వారాన్ని పాటించటం చూడమని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఆర్జేడీ జ్యోతి కుమారి విద్యార్థులకు కిట్లు అందజేశారు.



### స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా

## మా బతుకులు మారవా?

అనంతగిరి : అనంతగిరి మండలం, లొంగుపర్తి పంచాయతి, ఓనుకొండ గ్రామంలో 35 కుటుంబాలు 150 మంది జనాభా ప్రజలు ఉంటున్నాము మా గ్రామంనికి మెట్టు వలస రోడ్ సౌకర్యం కలిగినటు వంటి గ్రామం నుండి 7 కిలోమీటర్ల దూరం నుండి కొండల్లో వాగులో నడిచి వెళ్ళాలి.మా గ్రామా ప్రజలాంత గత 9 సంవత్సర ల నుంచి మేము మా ఓనుకొండ గ్రామానికి రోడ్ సౌకర్యం కోసం. ఎమ్మెల్యే. ఎంపీలు గిరిజన ప్రాంత పాడేరు ఐటిడిఏ.పిఓ, కలెక్టర్ వీళ్ళఅందరికీ మేము చాలా సార్లు తెలియపరిచి మా యందు దయదలిచి కనీసం మా వైపు కనుదలచి మా యొక్క ఓనుకొండ గ్రామానికి రోడ్ సౌకర్యం కల్పించామని మేమంతా తెలిపరిచము కానీ ఇప్పటివరకు ఏవరుకుడా మా మొరను అలకించలేదు. మా గ్రామంలో ప్రజలకు అనారోగ్యం తో హాస్పిటల్ తీసుకొని వెళ్లాలంటే 7 కిలోమీటర్ల దూరం కొండల్లో వాగులో నడిచి మొసుకొని రోడ్ సౌకర్యం కలిగిన మెట్టు వలస గ్రామంలో కి తీసుకొని వెళ్లాల్సి ఉంటుంది. ఇటీవల కాలం లో అనారోగ్యం తో బాధపడుతున్నా హీన పరిస్తితి లో మేము ఉన్న మమ్మల్ని చూసేది ఏవరులేరు. ఈ ఒక్క 7 కిలోమీటర్ల రోడ్ వల్ల మా ఒక్క గ్రామా ప్రజలకే కాదు మా ఓనుకొండ గ్రామానికి వచ్చే దారిలో 13 గ్రామ ప్రజలకు న్యాయం జరుగుతుంది, అలాగే ఎక్కడో ఉన్న పేదకోట,పినకోట అనంతగిరి మండల లో ఉన్న ప్రజలు అనంతగిరి మండల అవసర నిమిత్తం కోసం రావాలంటే సుమారు 100 కిలోమీటర్ల దూర ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది.అదే మా ఓనుకొండ గ్రామనికి 7 కిలోమీటర్ల రోడ్ ని ప్రభుత్వ వారు వెయిస్తే మా గ్రామం మీదగా వెళితే పినకోట,పెదకోట గ్రామాలకి సుమారు 16 కిలోమీటర్ల దురమే ఉంటుంది అంటే పినకోట పేదకోట గ్రామస్తులు అనంతగిరి మండల అవసర నిమిత్తం రావాలంటే సుమారు 50 కిలోమీటర్లు అలాగే మా ఓనుకొండ గ్రామం లో 5 వ తరగతి పాఠశాల, అంగన్వాడి కేంద్రం లేవు పాఠశాల గ్రామాల్లో ఉన్న ఇంటి బయట పిల్లలని కూర్చోపెట్టి వల్ల వృత్తిని చేబుతున్నారు.మా గ్రామంలో కరెంట్ కి బదులు గా సోలరుని కరెంటు ని వేశారు కానీ మా గ్రామం లో ఇల్లు కుటుంబాలు ఎక్కువ కావడంతో సోలార్ కరెంట్ కూడా పనిచెయ్యట్లేదు. పంచాయతి,ఎమ్ ఎల్ ఏ, ఎలక్షన్ జరిగే తప్పుడు మాకు ఓటు వేసి గెలిపించండి అని చెప్పి వెళ్లిన రాజకీయనాయకులు వాళ్లకు ఓటు వేసి గెలిపించిన తర్వాత మా గ్రామ ప్రజలు మేమంత పడుతున్న కష్టాలను తీర్చటానికి ఎవ్వరూ రావట్లేదు. ఇకనైనా మా ఓనుకొండ గ్రామలో చదుకున్న పాఠశాల, అంగన్వాడి కేంద్రం, భవనాలను మా గ్రామ పిల్లలకోసం నిర్మించి మా ఓనుకొండ గ్రామానికి రోడ్ సౌకర్యం కల్పిస్తారని మేము పడుతున్న కష్టాలను తీర్చమని మా గ్రామ ప్రజల బ్రతుకులు మార్చమని రాష్ట్ర ముఖ్యమంత్రి ని ప్రార్థిస్తున్నాము.అంటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మరియు జెడ్పిటిసి అభ్యర్థి శెట్టి. రాజు. గ్రామస్తులు తమ బాధలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓనుకొండ గ్రామ పెద్దలు జి.దేముడు జి.రమ్మన్న జి.గంగరాజు జి.పండన్న జి.చిన్నయ్యా చి.పోతురాజు చి.గంగులు చి.దేముడు జి.రాంబాబు ఎస్.శివ జి.వెంకట్ గ్రామ ప్రజలు తమ ఆవేదనలు వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి నారా లోకేష్ అరెస్ట్ కు ధర్నా



భీమునిపట్నం : వైసీపీ ప్రభుత్వ పనితీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని టీ డి పీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు అన్నారు.దళిత విద్యార్థిని నల్లపు రమ్యను అతి కిరాతకంగా హత్య చేసిన విషయంలో విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించడానికి సోమవారం గుంటూరు వెళ్లిన నారా లోకేష్ ను అక్రమ అరెస్ట్ కు నిరసనగా టి డి పి ఆధ్వర్యంలో భీమిలి గంటస్థంభం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ . అన్నెంపుణ్యం తెలియని దళిత విద్యార్థిని రమ్యను అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనలో మానవతా దృక్పథంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి గుంటూరులో వారి నివాసానికి వెళ్లిన నారా లోకేష్ ను అరెస్ట్ చేయడం పిరికి పంద చర్య అని అన్నారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తెచ్చామని చెప్పిన ఈ రాష్ట్ర ప్రభుత్వం చట్టం అమలు కోసం ఎటువంటి చర్యలు తీసుకున్నారని అన్నారు. దళిత విద్యార్థిని హత్య జరిగితే నిందితులను పట్టు కోవడం మానేసి ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడమే ద్యేయంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉందని కోరాడ రాజబాబు దుయ్యబట్టారు.కానీ ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడం కోసం మీరు బయపెడితే బయపడటానికి టి డి పి నాయకులు కార్యకర్తలు పిరికిపందలు కాదని కోరాడ రాజబాబు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ దళిత విద్యార్థిని హత్య యావత్ రాష్ట్రంతో పాటు దేశం కూడా ఉలిక్కి పడిందని కానీ ఈ రాష్ట్రాన్ని పాలించే పెద్దలకు మాత్రం చీమ కొట్టినట్లు కూడా లేదని అన్నారు. తక్షణమే నిందితులను అరెస్ట్ చేసి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. . ఈ కార్యక్రమంలో 2, 3, 72వ వార్డు కార్పోరేటర్ లు గాడు చిన్న కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, పి.వి.నరసింహులు, విశాఖ పార్లమెంటరీ కమిటీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు, మాజీ కౌన్సిలర్లు బడికంతం నీలకంతం, పిట్టా సురేష్,

1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ గరికిన కింగ్, పాసి కుమార్, రాజగిరి రమణ, గండిబోయిన పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజ నేయుడుగా ఆయన భక్తులచే పూజాభి షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపి స్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించి నట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



## రాష్ట్ర స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలలో
# మొదటి స్థానం కైవసం చేసుకున్న విశాఖ



గాజువాక : ఈ నెల 10, 11వ తేదీలలో కర్నూలు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలు, జాతీయ స్థాయి సెలక్షన్స్ లో విశాఖ జిల్లా నుండి 14 మంది క్రీడాకారులు పాల్గొనగా 12 మందికి బంగారు, ఇద్దరికి సిల్వర్ పతకాలు సొంతం చేసుకున్నారు. వీరికి సోమవారం గాజువాక కే.ఎన్.ఆర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నర్సింగ్ రావు చేతులమీదుగా సర్టిఫికెట్లు మెడల్సు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కె ఎన్ ఆర్ మాట్లాడుతూ రాష్ట్రం స్థాయి పోటీల్లో మొదటి స్థా నంలో నిలిచి ఓవరాల్ చాంపియన్ గా కప్ ను గెలుపొందినందుకు క్రీడాకారులను అద్యక్షులు టి.దుర్గాని అభినందించారు.

ఈ నెల 26 నుండి 29 వరకు గోవాలో జరిగే జాతీయ స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక అబినందనలు తెలిపారు.

# జగనన్న విద్యాకానుక ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖపట్నం జిల్లాలో 3,63, 114 మంది విద్యా ర్థులకు రూ.61కోట్ల వ్యయంతో జగనన్న విద్యా కానుక ఇవ్వడం జరుగు తుంది. రాష్ట్రంలో సుమా రుగా 25, 000వేల కోట్ల రూపా యలు వెచ్చించి మెరు గైన విద్య కోసం అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, జగ నన్న విద్యా దీవెన, ఫీజ్ రీయింబర్స్ మెంట్, ఇంగ్లీష్ విద్య, నాడు-నేడు, గోరు ముద్ద, నీ కంటి వెలుగు, ప్రభుత్వం పాఠశాలలో నాడు-నేడు పనుల ద్వారా అద్భుతంగా తీర్చిదిద్దటం వలన ఒక్క ఈ క్వీన్ మేరీ స్కూల్ లో స్కూల్ పునఃప్రారంభం కాకముందే 140 అడ్మిషన్స్ వచ్చాయంటే కారణం, ప్రైవేట్ విద్యా సంస్థ లు మించిన సదుపాయాలు రాష్ట్రం లో అన్నీ ప్రభుత్వ స్కూల్స్ లో కల్పించటం ద్వారా అని కితాబిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే పాటు 39వార్డ్ ఇంచార్జ్ కొల్లి సింహాచలం, ముజేబుఖాన్, మాధురి, బుజ్జి, కమల్, లండా రమణ, గుజరాపు రవి, యాసిన్, ఆడివిష్ణు, నౌషాద్, స్కూల్ టీచర్స్, స్కూల్ కమిటీ, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖపట్నం : విశాఖ దక్షిణ పరిధిలో 39వార్డ్ పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర, క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ లో 766 మంది విద్యార్థినిలకు లిజగనన్న విద్యా కానుకలి లో భాగంగా 7వ తరగతి నుంచి10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అందజేసే రెండవ విడత " లిజగనన్న విద్యాకానుక"లి కిట్లలో భాగంగా లి3 జతల యూనిఫారం, షూ, 2 జతల సాక్సులు, బెల్టు, స్కూల్ బాగ్, బై లింగువల్ పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్కులు, నోట్ బుక్లి లతో పాటు ఈసారి అదనంగా లిఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీలి ను పంపిణీ చేసిన

# ఎలిమెంటరీ స్కూల్లో జగనన్న విద్యా కానుక ప్రారంభించిన
## 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి



విశాఖపట్నం : నెహ్రూబజార్, ఎలిమెంటరీ స్కూల్లో సోమవారం జగనన్న విద్యా కానుక కార్య క్రమం 27వ వార్డ్ కార్పొరేటర్ శ్రీ గొలగాని వీరారావు బుజ్జి ప్రారంబించారు. స్కూల్లో 29 మంది చదువుతున్న విద్యార్థు లుకు విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చిన కిట్లు వాడు కుని ప్రతిరోజు బడికి తప్పని సరిగా హాజరు కావాలని, బాల్య దశలో విద్యార్థులు ఎంత శ్రద్ధగా పాట్యాఅంశాలు వింటే అవి మన విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది అని కార్పొరేటర్ శ్రీ గొలగాని వీరారావు బుజ్జి అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా వుండేటట్టు చూడాల్సిన బాధ్యత పాఠశాల సిబ్బంది పై వుందని ఆయన అన్నారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య సిబ్బందికి ఫోన్ చేసి తక్షణమే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇక నుంచి ప్రతిరోజూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని ఆయన ఆదేశించారు. పాఠశాల గదులు కూడా ఖచ్చితంగా పరిశుభ్రంగా ఉంచాలి అని ఆయన సిబ్బందికి సూచించారు. నాడు నేడు కార్యక్రమం ఎటువంటి నిధులు స్కూలుకి రాలేదు అని విద్యార్థులు బంధువులు అడిగిన ప్రశ్నకు స్కూల్ %ఎవీ% సమాధానం ఇచ్చారు. విధ్యాకానుక కిట్లో కొన్ని వస్తువులు లేవని అడిగిన వారికి త్వరలో వస్తాయి అని రాగానే అందజేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ తొనంగి శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, రాజు, నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోగిశ గణేష్ కు రాష్ట్ర సేవా రత్న అవార్డు




సింహాచలం : సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం విశాఖపట్నం జిల్లా ( సిటీ) కార్యదర్శి లోగిశ గణేష్ కు మదర్ థెరీసా సేవా సంస్థ నుండి అరుదైన రాష్ట్ర సేవా రత్న అవార్డు ఆ సంస్థ వ్యవస్థాపకులు కే కృష్ణమూర్తి కొంతమంది ప్రముఖులు చేతులు మీదుగా లోగిశ గణేష్ కు విశాఖ పట్నం జిల్లా పౌరు గ్రంధాలయం లో అందుకోవడం జరిగింది.ఈ అవార్డ్ ను అందుకున్న నుంచి మరింత బాధ్యత పెరిగింది అని గణేష్ అన్నారు గ్రామీణ వైద్యుడిగా గణేష్ గ్రామాల్లో తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందడం గమనార్హం. వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను సేవా రత్న అవార్డు గణేష్ కు రావడం వలన కొంతమంది హర్షనియం వ్యక్తం చేసారు ఈ అవార్డు రావడం పట్ల ఆర్ఎంపి వైద్యుల సంఘం జోనల్ అధ్యక్షుడు జంగంజోషి, గోపి సహచర వైద్యులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు విద్యాకానుక కిట్లను అందజేసిన
## 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ 2వ వార్డు సంగివలస ప్రాథమిక పాఠశాల అలాగే రాయపాలెం ఉన్నత పాఠశాలలో 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి విద్యార్థులకు విద్యాకానుక కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా చదువు ఆవశ్య కతను వివరిస్తూ పలువురు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సంగివలస ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రెడ్డిపిల్లి అప్పలరాజు, రాయపాలెం ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు జయంతి రాధా కుమారి , పాఠశాల చైర్మన్ ఉప్పాడ ప్రసాద్ రావు, డైట్ సీనియర్ లెక్చరర్ లండా సుధాకర్ , మరియు ఉపాధ్యాయ సిబ్బంది, టీడీపీ నాయకులు చోడిపిల్లి సాయి జయశంకర్, జగన్నాథ గణేష్ రెడ్డి, ఊళ్ళ దుర్గారావు, టీడీపీ నాయకులు చోడిపిల్లి సాయి జయశంకర్, జగన్నాథ గణేష్ రెడ్డి, ఊళ్ళ దుర్గారావు, జోగ సన్యాసి రావు, రిక్క సత్యవతి,చెన్నా పార్వతి, చేట్ల గురుమూర్తి రెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్
## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏసిడీపీఓ కి వినతి పత్రం ఇచ్చిన ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి



విజయనగరం జిల్లా(కొత్తవలస) : అంగన్వాడీ కేంద్రాల్లోని ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటీయూసీ) అనుబంధ సంఘం వియ్యం పేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు కె వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏ సి డి పి వో లక్ష్మీబాయి కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లా డుతూ.. నూతన విద్యా విధానం పై అంగన్వాడీలకు పూర్తి అవగాహన కల్పించాలని ఏసిడిపిఓ లక్ష్మీబాయి ని కోరామన్నారు. పాఠశాలల్లో విలీనమయ్యే అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి అదనపు వేతనం చెల్లించాలని కోరుతున్నామన్నారు. అర్హు లైన ఆయాలకు ముందుగా ప్రమోషన్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రమోషన్ ఇచ్చిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమం కోసం ఏఐటీయూసీ ద్వారా సమిష్టి కృషి చేస్తామని ఆమె అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రాజెక్టు ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు డేగల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బట్టలు పంపిణీ



విద్యార్థులకు కలిగొట్ల స్నిగ్ధ శ్రీ దేవి ఫౌండేషన్ ద్వారా సంవత్సరానికి హాస్టల్ ఫీజు తో కలిపి ఏబై వేల రూ,ఆర్థిక సహాయం చేస్తున్నట్టు ఎస్ఎంఎస్ ఇన్ఫ్రా ఫౌండషన్ చైర్మన్ మహేశ్వరరెడ్డి ప్రకటించారు. దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన ఆనందయ్య కరోనా మందును సుమారుగా 5000 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీ రామ్ మాట్లాడుతూ ఇలాంటి గొప్ప ఆశయాలతో ప్రజలందరకు సేవ చేయా లని సద్దుదేశంతో మా స్నిగ్ధ శ్రీ దేవి ఫౌండేషన్ ఈ కార్యక్రమాలను చేపట్టడం

భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి పురష్క రించుకొని స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు నందు గల స్నిగ్ధ శ్రీ కార్యాలయం లో 70 మంది పేదలకు ఒక నెల నిత్యావసర సరుకులును, 25 మంది పేద విద్యార్థినిలకు ఒక జత బట్టలు, మారికవలస అంధుల ఆశ్రమం లో నివసిస్తున్న 30మంది అంధులకు ఒక నెల నిత్యావసర సరుకులును అందజేశారు. అలాగే నీట్ పరీక్ష - 2021లో, కేటగిరీ-ఏ లో సీట్ పొందే 5గురు పేద విద్యార్థిని జరిగిందని, తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీముని పట్నం మండల తహసీల్దార్ కె వి. ఈశ్వరరావు, విశిష్ట అతిథిగా ఎస్ఎంఎస్ ఇన్ఫ్రా ఫౌండేషన్ చైర్మన్ మహే శ్వరరెడ్డి లు పాల్గొని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినం దించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బి ఎస్ ఎఫ్ కమాం డంట్ కె.యస్.ఎన్.మూర్తి, కె.భానోజీరావు, కె.శ్రీనివాసరావు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి నెబులిజర్ ను అందజేసిన
## వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు బంతికోల పద్మ






సబ్బవరం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి నెబులిజర్ ను సోమవారం వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు బంతికోల పద్మ అందించారు ఆమె తన సొంత నిధులతో పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ఆశీస్సులతో నెబులిజర్ ను ప్రభుత్వ వైద్యాధికారి డాక్టరు కిషోర్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నెబులిజర్ కొరతగా ఉంది అని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కోరగా ఆమె వెంటనే స్పందించి ఈ పరికరాన్ని అందజేశారు ఈ పరికరం రోగులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పి.రాధ, పి.శ్రావణి, బి.రమాదేవి, జెవి జయ, జె.కొండమ్మ,షేక్ ఫాతిమా బేబీ, జి.దుర్గ, పి.సంధ్య, ఎస్. వరహాలమ్మ, కె.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు నాడు నేడు మొదటి దశ విద్యార్థులకు అంకితం
## - జగన్న విద్యా కానుక పంపిణీ - ఎమ్మెల్యే గణేష్, చైర్ పర్సన్ ఆదిలక్ష్మి, చైర్మన్ జెట్టి శంకర్రావు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : మున్సిపాలిటీ పరిధిలోని 5 రోడ్ సెంటర్లో ఉన్న జడ్పీ మెయిన్ స్కూల్ లో 61 లక్షల తొమ్మిది వేల రూపాయలతో ఆధునీకరణ చేసిన పాఠశాలను పనులను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభోత్సవాలు చేశారు వాడుక నీరు, త్రాగునీరు మరుగుదొడ్లు, సైకిల్ పార్కింగ్ నూతన పాఠశాల తరగతి గది, తదితర ప్రదేశాల్లో ఆయన సంద ర్శించి సంతోషం వ్యక్తం చేసి ప్రారం భోత్సవంలో పాల్గొన్నారు. జగనన్న విద్యా కానుక పంపిణీకార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుడబండి ఆది లక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ జెట్టి శంకర్రావు,వైస్ చైర్మన్ గొలుసు నరసింహ మూర్తి, వర్క్స్ డి యి మృత్యుంజయ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కనకమహాలక్ష్మి, చోటి. మండల విద్యాశాఖ అధికారిణి కో ఆప్షన్ సభ్యులు, లగుడు స్వామి, రోజా, గూడ బండి నాగేశ్వరరావు, మోడల్ స్కూలు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ లు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలారంలో వాజ్‌పేయి వర్ధంతి



కొయ్యూరు : కొయ్యూరు మండలం బాలారం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్‌పేయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ నాడు నేడు బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వంలో ఉన్నంత వరకు అభివృద్ధి వైపు ముందుకు దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు మంగ తల్లి, అర్జున్ రెడ్డితో పాటు ఈ కార్యక్రమం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చరణ్ రాజ్ జన్మదిన వేడుకులు

## ముఖ్య అతిథిగా పైల హాజరు



పరవాడ : పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సబ్బవరపు రామస్వామి మనమడు వైయస్సార్సీపి యూత్ లీడర్ చరణ్ రాజ్ జన్మదిన వేడుకలు అంగరంఘ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పైల శ్రీనివాసరావు, వైయస్సార్సీపి పరవాడ మండలం జెడ్పటిసి అభ్యర్థి పి.ఎస్.రాజు పాల్గొని రిసార్ట్స్ లోని తన సన్నిహిత స్నేహితులు సమక్షంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము అతిథిలు మాట్లడుతూ చరణ్ రాజ్ ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలి అని అకాక్షించారు. పుట్టిన రోజు వేడుకలు కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరపువరపు అప్పలనాయుడు , గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు గొపి , మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్లా కనకరావు, పెందుర్తి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ పయిల జూనియర్ అప్పల నాయుడు, వాడ చీపురుపల్లి ఎంపిటీసి అభ్యర్థి బూస అప్పలరాజు, వాడ చీపురుపల్లి వైయస్సార్సీపి కన్వీనర్ కూండ్రపు పెద్దింటి తాతాజీ,వైయస్సార్సీపి సోషల్ మీడియా ఇన్ చార్జ్ ఈరుగుల లక్ష్మీప్రసాద్, మరియు కుటుంబ సభ్యులు తన స్నేహితులు తథితర్లు పాల్గోన్నారు.



# పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో

# అటల్ బిహారి వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు




విశాఖపట్నం : లాసన్స్ బే కాలనీ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో అటల్ బిహారి వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ అనకాపల్లి జిల్లా ఇంచార్జి ఎస్వివిఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న అయిన అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25, 1924 న గ్వాలియర్ లోని ఒక మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారని అన్నారు. అటల్ బిహారి వాజపేయి గారు భారత ప్రధానిగా ఉన్న సమయంలో భారత దేశంలో జాతీయ రహదారులు వెయ్యడం జరిగిందని, జాతీయ రహదారులు వల్ల కలిగే లాభాలను వివరిస్తూ ప్రయాణించే సమయం తగ్గడం, అలాగే ఇంధనం వాడకం తగ్గుతుంది అని తెలియజేశారు. జాతీయ రహదారుల వల్ల గ్రామాలను రోడ్లు ద్వారా నగరాలకు కలపడం వల్ల ఆర్థిక అభివృద్ధి ఉంటుంది అని తెలియచేసారు. దేశంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం వల్ల దేశం ఆర్థికంగా బలపడుతుంది అని తెలియజేశారు. 1974 లో తొలిసారిగా ప్రోఖ్రాన్ అణుపరీక్ష జరిపిన భారతదేశం, మళ్ళీ 24 సంవత్సరాల తరువాత, 1998 మే నెలలో భారతదేశం రాజస్థాన్ లోని పోఖ్రాన్ ఎడారిలో ఐదు భూగర్భ అణు పరీక్షలను నిర్వహించిందని తెలిపారు. వాజపేయి గారి ప్రభుత్వం యేర్పడిన నెల రోజులలోనే ఈ పరీక్షలు జరిగినవి అని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ 1975 నుండి 1977 ల మధ్య, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాని, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జన్సీ కాలంలో అనేకమంది విపక్ష నాయకులతో పాటు వాజపేయి కూడా అరెస్టు కాబడ్డారు. 1977 సార్వత్రిక ఎన్నికలలో జనతా పార్టీ విజయం తరువాత ఆయన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీవ్యవహారాల శాఖామాత్యులుగా పనిచేశారు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఐక్యరాజ్య సమితి యొక్క సర్వప్రతినిధి సభలో హిందీలో ప్రసంగించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచారు. 1979లో జనతా ప్రభుత్వం కూలిపోయే నాటికి వాజపేయి, స్వతంత్రంగా గౌరవప్రథమైన రాజకీయవేత్తగా, అనుభవజ్ఞుడైన నాయకునిగా ఎదిగారు అని అన్నారు. 1996 సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీగా బి.జె.పి అవతరించింది. అపుడు వాజపేయి భారత 10వ ప్రధానమంత్రిగా ఎన్నుకోబడ్డారు. వాజపేయి గారు ప్రధానిగా ఉన్న సమయంలో 1998 మే లో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా. అబ్దుల్ కలాం గారి పర్యవేక్షణ లో అణు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ అణు పరీక్షకు ఆపరేషన్ శక్తి గా పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.సుహాసిని ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కొప్పిశెట్టి, జగపతి రాజా బహదూర్, దామోదర్ యాదవ్, పాలిమేర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బోగాది స్వామి నాయుడు, దిలీప్ వర్మ, వర్రే లలిత, జిల్లా కార్యదర్శి చల్లా మంజుల, ధానేశ్వర రావు, రాష్ట్ర స్థాయి నాయకులు వల్లూరి మోహన్ రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి కి కటకటలాడుతున్న లోగుమ్మకోట గ్రామస్తులు





అనంతగిరి : అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీలో లోగుమ్మ కోట గ్రామం, నాలుగు నెలల బట్టి తాగడానికి మంచినీరు లేక రెండు కిలోమీటర్ల దూరం గెడ్డకు వెళ్లి మంచినీరు తెచ్చుకుంటున్నాము అని గ్రామస్తులు తెలిపారు. బోరు అయితే ఉంది గాని పనిచేయటం లేదని మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో గెడ్డ కూడా బురద రావడంతో గిరిజనులు మంచి నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.

ఆ నీరు తాగడం వల్ల మలేరియా టైఫాయిడ్ విషజ్వరాలు వస్తున్నాయని తెలిపారు తక్షణమే అధికారులు స్పందించి మాకు మంచి నీటి కష్టాలు తీర్చాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చీడిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారికి అవార్డు




అవార్డు అందుకుంటున్న వైద్యాధికారి జగదీష్

కొయ్యూరు : మండలంలో యూ.చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి డాక్టర్ టిఎస్ఎన్.జగదీష్‌కు ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు దక్కింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. మారుమూల ప్రాంతంలో వైద్య సేవలు అందించినందుకు గాను వైద్యాధికారి జగదీష్‌కు అవార్డు రావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# డిటి ఆనందరావుకు పురస్కారం



అవార్డు అందుకుంటున్న డిటి

గొలుగొండ : రెవెన్యూశాఖలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గొలుగొండ మండలం డిప్యూటి తహశీల్దార్ ఆనందరావుకు ఇన్‌చార్జ్ మంత్రి కన్నబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు. విశాఖ పోలీస్ బేరక్స్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ఆనందరావు తీసుకున్నారు. రెవెన్యూపరంగా అన్ని విభాగాల్లో ప్రజలకు, రైతులకు, సిబ్బందికి అందించిన ఆదరణకు డిటి ప్రతిభకు ఉత్తమ పురస్కారం అందుకోవడంపై మండలంలో ఉద్యోగులు ఆనందరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



మాకవరపాలెం : జగనన్న విద్యా కానుక ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులకు విద్యాకానుక కిట్లను మాకవరపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు భిమిరెడ్డి గోవింద రావు, పాఠశాల చైర్మన్ రుత్తల సన్యాసి నాయుడు, పాఠశాల ప్రధానోధ్యాయులు పద్మజ, ఉపాద్యాయ సిబ్బంది పాల్గొన్నారు.,

# వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో

## సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన

# ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ప్రముఖ బీసీ నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని సందర్భంగా సెంట్ ఆన్స్ హై స్కూల్ జగదాంబ దగ్గర గల గౌతు లచ్చన్న విగ్రహం వద్ద ఆయనకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న ప్రముఖ బీసీ నాయకులు శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులు స్వతంత్ర సమరయోధులు గా కూడా పేరు తెచ్చుకున్నారు ఇటీవల గవర్నమెంట్ ఆయన పేరు మీద రీసెర్చ్ సంస్థలు కూడా ప్రారంభించడం జరిగింది ఈ నా ప్రతి బిసి నాయకులకు ఆదర్శప్రాయుడు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు మాజీ కార్పొరేటర్ హేమలత సిటీ మోటార్స్ వెంకటేశ్వరరావు కోట రమేష్ సత్యనారాయణ ఆచారి బోధల రమేష్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



అచ్యుతాపురం : మండలంలో మాటూరు పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆదివారం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయిని బిల్లా నూకరత్నం అధ్యక్షతన యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బీమవరపు నాగమోహన రావు, ధోని నూకరాజు, టి.ఉమామహేశ్వరి లను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి, మహిళా కమిటి కన్వీనర్ కె సుభాషిణి దేవి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు నిడదవోలు శ్రీనివాస రాజు, సబ్బారపు నూకరాజు జి ఎస్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలికల పాఠశాల-2 ప్రజలకు అంకితం



అనంతగిరి : మండల కేంద్రములో గల గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలికల పాఠశాల-2 ను మన బడి నాడు నేడు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ప్రజలకు అంకితం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఎల్.బి.వెంకటరావు పాఠశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ రూతు ఏటిడబ్ల్యూఓ, స్థానిక ప్రధానో పాధ్యాయులు ఎల్.బి.దయానిధి, ప్రధానో పాధ్యాయులు జి.మల్లేశ్వరి, పిసి కమిటీ చైర్మన్ చిన్నా రావు, నాగులు, నరాజి. రామారావు మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లపు రమ్యను హత్యచేసిన నిందితుడికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్



అన్నవరం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టపగలు గుంటూరు లో నల్లపు రమ్య అనే బిటెక్ విద్యార్థినిని అతి కిరాతకంగా హత్య చేయడం రాష్ట్ర ప్రభుత్వం పాలనా వైఫల్యానికి నిదర్శనం అని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ కార్యదర్శి సరమర్ల మధుబాబు దుయ్యబట్టారు, దళిత ఓట్ల తో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం దళితులకే రక్షణ కల్పించకపోవడం దారుణమని అన్నారు, ఈ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి దళితులకు రక్షణ లేకుండ పోయింది, హైదరాబాద్ లో ప్రియాంక రెడ్డి ని హత్యాచారం చేసినప్పుడు నిందుతులను ఎన్కౌంటర్ చేసినప్పుడు కెసిఆర్ కు హ్యాట్సాఫ్ చెప్పిన జగన్మోహన్ రెడ్డి తన పాలనలో అమ్మాయిలపై జరుగుతున్న హత్యలపై ఎందుకు చర్యలు వెంటనే తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు, హత్య కాబడ్డ నల్లపు రమ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను పోలీసులు అరెస్ట్ చేయడం, ఇదెక్కడి సంప్రదాయమని, ఇది నియంత పాలనా కాదా అని ప్రశ్నించారు, నిందుతుడిని ఉరి తియ్యాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో స్థానిక పార్టీ నాయకులు బండారు సురేష్, కడుపుకట్ల కృష్ణ, రాయి శ్రీనివాస్, తాడి సింహాచలం అంబేద్కర్ యూత్ సభ్యులు రాయ్ శ్రీను, కొవ్వాడ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెదముషిడివాడలో నిత్యవసర సరుకులు పంపిణీ




పరవాడ : జె.డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జోబ్ డానియేలు మరియు వారి సతీమణి శాంతి జోబ్ ఆధ్వర్యంలో పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామంలో కరోనా థర్డ్ వేవ్ విజృంబిస్తున్న వేళ చిన్న చిన్న క్రైస్తవ మందిరలు మూతపడటంతో ఇబ్బందులు ఏదుర్కొంటున్న 100 మంది క్రీస్తు సేవకుల కుటుంబాలకు 25కేజిల బియ్యం, 16 రకాల నిత్యావసర వస్తువులు,మాస్క్ లు , శానిటైజర్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర సి.ఇ.సి. సభ్యులు పైల శ్రీనివాసరావు , జెడ్.పి.టి.సి. అభ్యర్థి పరవాడపి.ఎస్.రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదముషిడివాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పల్లా నాగమణి కుమారుడు పల్లా అప్పారావు (కబ్బాడి), ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసరావు , వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు యలమర్తి బుజ్జి, ఓమ్మి అర్జున్ ,8వ వార్డు మెంబర్ చెల్లురి మాణిక్యరావు , పాస్టర్స్, రెవ.రంగారావు , బ్రదర్ :డేవిడ్ రాజు గారు, బిషప్.జాన్ సామ్యూల్ , పరవాడ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ రెవ. జయరాజు , ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె. డానియేలు, ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




జివిఎంస 91వ వార్డు లక్ష్మి నగర్ ప్రభుత్వ పాఠశాలలో,గోపాళపట్నం జెడ్పి హైస్కూల్లో, ఇందిరానగర్ ఎంపీపీ స్కూల్లో, జగనన్న విద్యాకానుక కిట్లను పంపినీ చేస్తున్న జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కరరావు

# దేశం క్షేమంగా ఉండాలని కోరుకున్నా

**- శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా**





తిరుమల /తిరుపతి : దేశం క్షేమంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయూరారోగ్యాలతో ఉండాలని శ్రీ పద్మావతి అమ్మవారిని కోరుకున్నానని స్పీకర్ శ్రీ ఓం బిర్లా పేర్కొన్నారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సోమవారం మధ్యాహ్నం కుటుంబ సమేతంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద స్పీకర్ కు టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జేఈవో సదా భార్గవి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంబానికి మొక్కు కున్న అనంతరం ఓంబిర్లా అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి స్పీకర్ కు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అందించారు. ఎంపి లు వి.విజయసాయిరెడ్డి, పివి మిథున్ రెడ్డి, ఎం. గురుమూర్తి , డిప్యూటీ ఈవో కస్తూరి బాయి పాల్గొన్నారు.




**ఆంధ్రాయూనివర్సిటీ ఆవరణం లో గల పచ్చదనం అభివృద్ధి కోసం ఆంధ్ర యూనివర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి ని కలిసి చర్చించిన రంజిత్ ప్రాపర్టీస్ & డెవలపర్స్ అధినేత అన్నేపు రంజిత్ కుమార్, రమణరాజు**

# విద్య కు భరోసా నాడు-నేడు



శ్రీకాకుళం : నాడు - నేడు కార్యక్రమం ద్వారా విద్యకు భరోసా లభించిందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. నాడు - నేడు కార్యక్రమం మొదటి దశ పూర్తి, రెండో దశ పనులకు శ్రీకారం, జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమం సోమవారం సోమవారం జరిగింది ఈ కార్యక్రమంలో స్పీకర్ ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నూతన నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. కొత్త పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నాడు నేడు పనుల వలన విద్యా సంస్థలకు భరోసా లభించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా కొన్ని పాఠశాలలను సందర్శించారని, పాఠశాలలో గల సమస్యలను పరిశీలించారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాలపై దృష్టిసారించి రాష్ట్రస్థాయిలో అన్ని పాఠశాలల మార్పుకు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యుత్ దీపాలు, విద్యార్థులకు బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు, నిరంతర నీటి సరఫరాతో మరుగు దొడ్లు , రక్షిత తాగునీరు, పెయింటింగ్, వంట గది, ఇంగ్లీష్ లాబ్, ఆకర్షణీయమైన రంగులు బొమ్మలతో విద్యార్థులను మంచి పరిసరాలకు ఆలవాలం చేసేవిధంగా సుందరంగా తీర్చిదిద్దిన జరిగిందని అన్నారు. పాఠశాల వాతావరణం విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండటంతో విద్యార్థుల చదువు చక్కగా సాగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఏ విషయంలో వెనుకంజ వేయరాదని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సైతం పోటీ పరీక్షల్లో నిలదొక్కుకోవాలని ఉద్దేశంతో ఆంగ్ల మీడియంను ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. తెలుగు తప్పనిసరిగా చదువుతూ ఆంగ్ల మీడియంలో విద్యాబోధన జరుగుతుందని తద్వారా విద్యార్థులకు సబ్జెక్టు నేర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు కలలు కనే చదువులను సులభంగా చేరుకోవచ్చని స్పీకర్ అన్నారు. ప్రభుత్వం అందించిన చక్కటి అవకాశాన్ని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని, ఉన్నతంగా తయారు కావాలని స్పీకర్ కోరారు. కలలను నిజం చేసుకోవాలని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు. రెండో విడత నాడు నేడు కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు. జగనన్న విద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని బ్యాగు, సాక్సులు, బూట్లు, టై, నిఘంటువు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు తదితర తొమ్మిది రకాల వస్తువులను అందించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులు గతంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారై అదే ఉత్సాహంతో వెళ్లే పరిస్థితి కలిగిందని స్పీకర్ చెప్పారు. నాడు నేడు కార్యక్రమం లో రెండవ విడతగా రాష్ట్రంలో 16328 పాఠశాలలలో 4535 కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతున్నట్లు ఆయన వివరించారు.

# ఘనంగా స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



గాజువాక: యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైలం సంక్షేమ సంఘం పారిశ్రామిక ప్రాంతం గాజువాక సంఘం గౌరవ అధ్యక్షులు డి దేవన్ రాజు,అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు ఈశ్వరరావు అధ్యక్షతన స్వాతంత్ర సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 112 వ జయంతి వేడుకలు 72 వార్డ్ వుడా కాలనీ లో ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్య క్రమంలో గాజువాక నియోజకవర్గం పరిధిలోని గ్రామాల వారీగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్, న్యాయవాది అండి బోయిన లక్ష్మి విచ్చేసి సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి గారు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. నూతనంగా ఎన్నికైన యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైలం సంఘ నాయకులను అభినందించి, సంఘం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి చెందాలని ఇప్పుడు ఎన్నికైన వాళ్ళందరూ యువకులు కనుక ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. గౌతు లచ్చన్న స్వతంత్ర పోరాట యోధులు అని ఆయన గీత ఉపకులాల హక్కులకోసం పోరాడిన వ్యక్తి అని, అలాంటి మహావ్యక్తి జయంతి కార్య క్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం ఆనందకరమైన విషయమని కొని యాడారు. యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వతంత్ర సమరయోధులు, ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొన్న వ్యక్తి అని,అంతేకాకుండా సముద్రం నుంచి ఉప్పు పండించి వచ్చిన డబ్బులతో ఉప్పు సత్యాగ్రహానికి సహకరించిన వ్యక్తి మంత్రి వర్గంలో ఉంటూ మద్యపాన నిషేధం కోసం అవిశ్వాస తీర్మానం పెట్టి అప్పుడు ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టిన గొప్ప వ్యక్తి,

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి హరిజనుల కోసం అంటరానితనాన్ని రూపుమాపటం కోసం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. రాత్రి పాఠశాలలు పెట్టె చదువు వల్లే అభ్యుదయం ఉంటుందని చెప్పిన వ్యక్తి అలాంటి వ్యక్తి 112 వ జయంతి వేడుకలు నిర్వహించిన సంఘం వారిని అభినందించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటరమణ కడవల నాయుడు, ఏ కుల వెంకటేష్ గౌడ్, నెల్లి సాధు రావు, బుజ్జి, కన్నబాబు, పూడి వెంకటరమణ ,నడిగట్ల గురుమూర్తి, దొమ్మేటి రమణారావు, గోవింద్ గౌడ్, అప్పలరాజు, గిరి, రెడ్డి శ్రీనివాసులు, మంగరాజు, సంపంగి అప్పల మూర్తి, చాల్లే, సంఘ నాయకులు మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## మాజీ శాసనసభ్యులు గండిబాబ్జి



పరవాడ : రక్తదానంప్రాణదానంతో సమానమనీ పరవాడ మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి అన్నారు. పరవాడ మండలము తాణాం గ్రామంలో కన్నూరు వెంకటరమణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అయనకు పరవాడ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, సబ్బవరం జడ్పిటిసి అభ్యర్థి గండి రవికుమార్ ,పరవాడ మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, పరవాడ జడ్పిటీసి అభ్యర్థి అట్టా సన్యాస అప్పారావు, అగనంపూడికి చెందిన వై రాజేష్, మంత్రి గిరిప్రసాద్ తాణాం గ్రామానికి చెందిన 12 మంది వార్డు మెంబర్స్ మరియు కన్నూరు యువసేన సభ్యులు మరియు పరవాడ, తాడి, చీపురుపల్లి, సబ్బవరం, ఇ.బోనంగి, వెన్నెలపాలెం, అగనంపూడి గ్రామాలు నుంచి వచ్చిన నాయకులు అభిమానులు తథితర్లు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. కన్నూరు వెంకటరమణ జన్మదిన సంద ర్భంగా కన్నూరు యువసేన వారు ఆధ్వర్యంలో లయన్స్ బ్లడ్ బ్యాంక్ వారి పర్య వేక్షణలో ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరంనీ పరవాడ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ మరియు పరవాడ మాజీ జడ్పిటీసి సభ్యులు పైల జగన్నాధరావు మరియు తాణాం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవీ చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరము గండి బాబ్జి మాట్లడుతూ అన్నిదానాలు కన్న రక్తదానం ఎంతో మంచిది అన్నారు. రక్తదానం చేయడం వలన మరొక్కరికి ప్రాణదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 60 మంది రక్త దానం చేసారు అని కెవిఆర్ యువసేన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కెవిఆర్ యువ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 14వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు జమ చేయాలి

## టోకూరు సర్పంచ్ మొసియ, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు



అనంతగిరి : 14వ ఆర్థిక సంఘం నిధులు తిరిగి పంచా యతీలకు జమ చేయాలని కోరుతూ ఎంపిడిఓ తాసిల్దార్ కి టోకురు సర్పంచ్ కిల్లో మోస్య బొర్ర సర్పంచ్ జన్ని అప్పారావు వినతిపత్రం అందజేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు అక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకొంటే పంచాయతీ అబి ,వృద్ధి ఎలా చేయాలని వారు ప్రశ్నించారు ఇప్పటికే పైపులైన్లు మరమ్మతులకు గురయ్యాయి అని అది మరమ్మతులు చేయాలంటే బిల్లులు పెట్టుకునే అవకాశం కూడా లేదని విమర్శించారు ఇప్పటివరకు పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనం వీధి లైట్లు బ్లీచింగ్ ఇటువంటి జగన్న స్వచ్ఛ సంకల్పం ఇటువంటి పనులు చెయలన్న డబ్బులు ఉండాలని అన్నారు.

15వ ఆర్థిక సం ఘం నిధులు ఉన్నప్పటికీ బిల్లులు పెట్టుకునే అవకాశం లేదని ఫ్రీజింగ్ లో ఉందని తెలిపారు సిఎఫ్ ఎంఎస్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ల హక్కులు కాలరాయడమే అవుతుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో బిల్లులు సులభతరంగా అయ్యే విధంగా సకాలంలో బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారుల వైఫల్యం వలనే కొఠియా సమస్యలు

**- ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇచ్చిన లోక్‌సత్తా పార్టీ, అఖిలపక్షం నేతలు**



విజయనగరం : కొఠియా వివాదాస్పద గ్రామాల కోసం అటు ఒడిశా రాష్ట్రం, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గొడవలు పడే పరిస్థితి కి మూలకారణం జిల్లాలో ని అటవీశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారుల పనితీరే నని లోక్సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు,సోమవారం పార్టీ నేతలు,ప్రజాసంఘాల ప్రతినిధులతో కలసి రాష్ట్ర అంచనాల కమిటీ అధ్యక్షుడు, సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర తో సమావేశమైన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కొఠియా వివాదాస్పద గ్రామాల్లో కి ఒడిశా అధికారులు విచ్చలవిడిగా తిరిగి తమ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ,గ్రామాల్లో రోడ్లువేసి,భవనాలు నిర్మిస్తుంటే జిల్లా రెవెన్యూ అధికారులు, అటవీశాఖ అధికారులు ఇన్ని సంవత్సరాలుగా ఏమి చేస్తున్నారని,ఎందుకు ఒడిశా అధికారులను నేతలను అడ్డుకోలేదని, ఎమ్మెల్యే గా రాజన్నదొర గిజనులకు అండగా ఉండకపోతే ఒడిశా నాయకులు మరీ అన్యాయం గా ప్రవర్తించే వారని,రాజన్నదొర కొఠియా గ్రామాల కోసం చాలా తపనపడ్డారని,పిఓ కుర్మానాధ్ కూడా ప్రణాళికా బద్దంగా పని చేస్తున్నారని అన్నారు,అధికారులు చేసిన పాపం వలనే సరిహద్దుల్లో ఒకరినొకరు తిట్టుకొనే పరిస్థితి దాపురించిందని మధ్యలో గిరిజనులు నలిగిపోతున్నారని భీశెట్టి ఆవేదన వ్యక్తంచేశారు.

లిపర్యటన ఎందుకు రద్దు చేశారో జిల్లా అధికారులు చెప్పాలి!లి

ఒడిశా అధికారులు, నాయకులు చేస్తున్న పిచ్చి ప్రకటనలను దీటుగా ఎదుర్కొనేందుకు ఎమ్మెల్యే, పిఓ పక్కా ప్రణాళికతో సోమవారం పగులుచెన్నూరు లో గిరిజనులతో ఏర్పాటు చేసిన సమావేశం వెంటనే రద్దు చేసుకోవాలని జిల్లా అధికారులు ఎందుకు అదేశాలు జారి చేశారో ప్రజలకు చెప్పాలని భీశెట్టి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లను కోరారు,ఒకవేళ ఒడిశా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోని ఉంటే ఈ రోజు ఒరిస్సా నాయకులు, కొఠియా గ్రామాల్లో ఎందుకు సాలూరు ఎమ్మెల్యే కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కి వ్యతిరేకంగా నినాదాలు చేశారో అధికారులు చెప్పాలని అన్నారు,ఒడిశా నేతలు పద్దతి తప్పి మాట్లాడుతున్నారని ఇది మంచిపద్దతి కాదని భీశెట్టి అన్నారు,ప్రభుత్వం పెద్ద స్థాయి లో గిరిజనులకి అండగా ఉండకపోతే కొఠియా గ్రామాలు,లక్షల కోట్లు విలువైన మైన్స్,మినరల్స్ వదులుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని హితవుపలికారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల ప్రతినిధులు జిల్లా యువజన సంఘాలు అధ్యక్షుడు మమ్ముల తిరుపతి రావు,మాతృభూమి సేవా సంఘం అధ్యక్షుడు ఇప్పలవలస గోపీ,విజయనగరం యూత్ అసోసియేషన్ కార్యదర్శి అంబులెన్స్ శివ,పాల్గొన్నారు

## పట్టు నుంచి దుస్తులే కాదు వైద్య ఉపకరణాలు కూడా

### గీతం సదస్సులో పరిశోధకుల వెల్లడి



సాగర్‌నగర్ : పట్టు ఉత్పాదన ద్వారా ఇప్పటి వరకు దుస్తులు మాత్రమే తయారు చేయువచ్చునని తెలిసిన ప్రపంచానికి ఇక పై శరీరంలో వివిధ చికిత్సలకు వాడే వైద్య ఉపకరణాలు సహితం అందుబాటులోకి రానున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సెరీబయోటెక్నాలజీ ప్రయోగశాల ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ ఈ -సదస్సులో పరిశోధకులు వెల్లడించారు. సదస్సులో పాల్గొన్న అమెరికాలోని టఫ్ట్ విశ్వవిద్యాలయం టిష్యూ ఇంజనీరింగ్ పరిశోధనా కేంద్రం డైరక్టర్ ప్రొఫెసర్ డేవిడ్ కప్లాన్ మాట్లాడుతూ కీళ్ళ శస్త్ర చికిత్సలో ప్రస్తుతం వినియోగిస్తున్న సర్జికల్ స్క్రూలు, ప్లేట్‌ల స్థానంలో పట్టుతో తయారైన ఉత్పత్తులను తాము రూపొందించామని వెల్లడించారు. వీటికి ఎఫ్‌డిఎ అనుమతి కూడా లభించిందని తెలిపారు. వీటి వాడకం వల్ల దీర్ఘకాలంలో శరీరంలో ఇన్‌ఫెక్షన్‌లు కూడా దరిచేరవని తెలిపారు. ఐఐటి గౌహతి బయోమెటీరియల్స్ మరియు టిష్యూ ఇంజనీరింగ్ పరిశోధనా కేంద్రం నిపుణుడు డాక్టర్ బిమన్ బి.మండల్ మాట్లాడుతూ గౌహతి లోని తమ పరిశోధన బృందం పట్టు ఉత్పత్తుల నుంచి వివిధ వైద్య ఉపకరణాలు తయారు చేసిందని వెల్లడించారు. మధుమేహ వ్యాధి ఉన్నవారిలో కాలిపై ఏర్పడే కురుపులను కప్పి ఉంచడానికి, కాలిన గాయాలు కప్పి ఉంచడానికి అవసరమైన డ్రస్సింగ్ మెటీరియల్‌ను పట్టు వ్యర్థాలతో తయారు చేసామని తెలిపారు. కర్ణాటకాలోని పట్టు పురుగుల జన్యు సంరక్షణ కేంద్రం నిపుణురాలు రిత్విక సుర్ మాట్లాడుతూ దేశంలో అరుదైన 489 పట్టు పురుగుల జన్యువులను సేకరించి తమ సంరక్షణ కేంద్రంలో పరిశోధకలకు అందుబాటులో ఉంచామన్నారు. అధిక ఉత్పత్తి సాధించే పట్టు పురుగుల బ్రీడ్‌లను తయారు చేయుడానికి తమ వద్ద ఉన్న జన్యు నిల్వలు ఉపకరిస్తాయన్నారు. అనంతపూర్‌లోని హిందూపూర్‌లో గల రాష్ట్ర పట్టు పరిశోధన అభివృద్ధి కేంద్రం డైరక్టర్ డాక్టర్ పి.జే.రాజు మాట్లాడుతూ దేశంలోని వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకుని నిలిచేలా అయా ప్రాంతాలకు తగిన విధంగా పట్టును ఉత్పత్తి చేసే సరికొత్త బ్రీడ్‌లను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పట్టు ఉత్పత్తి రంగంలో కార్మికుల కొరత అధికంగా ఉందని ఈ దృష్ట్యా పరిశోధకులు నూతన యంత్ర పరిజ్ఞానం అభివృద్ధి చేయాలని కోరారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.ఎమ్.మమత మాట్లాడుతూ దేశంలో పట్టు పురుగులను నిజానికి చైనా, జపాన్, రష్యా, ఫ్రాన్స్, ఇటలీ దేశాల నుంచి వివిధ సందర్భాలలో దిగుమతి చేసుకున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం వీటి స్థానంలో అధిక పట్టు ఉత్పత్తి సాధించే నూతన పట్టు బ్రీడ్‌లను అభివృద్ధి చేసుకోవలిసి ఉందన్నారు. సదస్సు కార్యదర్శి ప్రొఫెసర్ ఎమ్.అనిత, సదస్సు కన్వీనర్ డాక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ ఆదిత్యనాథ్ సమీక్ష

అమరావతి: ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, ర్యాంకును నిలబెట్టుకునేలా అధికారులు పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఆదేశించారు.

పరిశ్రమల సేవలన్నీ ఆన్‌లైన్‌లో సులభతరంగా ఉండాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై సీఎస్ ఆదిత్యనాథ్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాల వలవన్ సహా పలుశాఖల కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ మాట్లాడుతూ.. “దేశంలోనే ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉంది. దానిని నిలబెట్టుకోవాలి. వాణిజ్య, వ్యాపార సేవలు నిర్దిష్ట సమయంలో అందించాలి.

జిల్లా స్థాయిలో కూడా నోడల్ అధికారులను నియమించాలి. జిల్లా కలెక్టర్లు వినియోగదారులతో స్వయంగా మాట్లాడాలి. కార్యదర్శులు, శాఖాధిపతులు, కలెక్టర్లు సంయుక్తంగా పనిచేయాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలి” అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే సీఎం జగన్ లక్ష్యం

### - నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు





అక్కయ్యపాలెం : గ్రేటర్ విశాఖ 25వ వార్డు మధురానగర్ జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో జరిగిన మనబడి “నాడు-నేడు” కార్యక్రమంలో నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలువురు విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి విద్యార్థిని , విద్యార్థులను తన సొంత కుటుంబ సభ్యుల్లా భావించి వారికి నాణ్యమైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేం దుకు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారికి అనేక రకాలుగా తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. జగనన్న గోరుముద్ద, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యా కనుక ల ద్వార విద్యార్థుల కోసం ఇప్పటివరకు 29200 కోట్లు ఖర్చు చేశారని ఆయన అన్నారు.

కావున ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి మీరు చదువుకున్న స్కూల్ కి మరియు తల్లిదండ్రుల కి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, హై స్కూల్ మాస్టర్ టీ. రమణ, ప్రైమరీ స్కూల్ మాస్టర్ బి. దేముడు బాబు, బి. గోవింద్ తో పాటు స్కూల్ టీచర్స్, స్కూల్ కమిటీ, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిర్యాదులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి



విశాఖపట్నం : స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యా దు లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లిఖార్జున అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన “స్పందన” కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించారు.ఈరోజుస్పందన కార్యక్రమంలో 254 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం .వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, ఆర్.గోవిందరావు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'పేడాడ' పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సతీమణి సీదిరి శ్రీదేవి



విశాఖపట్నం : వైసిపి నాయకులు పేడాడ రమణ కుమారి పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కటింగ్ చేయించి పేడాడ రమణకుమారి కి తినిపించారు. మాధవధార నివాసంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మంత్రి సతీమణి శ్రీదేవి పేడాడ రమణకుమారి దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు.మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకునే ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ప్రముఖ వ్యాపారవేత్త పేడాడ నర్సింగరావు , రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ చైర్మన్ అన్నెపు రంజిత్ కుమార్ ,వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ ,చిన్నబాబు సనపల, అన్నెపు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖా ధర్మాన కృష్ణదాస్ ను విశాఖపట్నం ప్రభుత్వ అథితిగృహంలో విశాఖపట్నం, కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాల లక్ష్మి వెంకటరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువ కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి ధన్యవాదములు తెలియజేశారు.

## నిరంతర ప్రక్రియగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచండి

### - జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకట కుమారి



విశాఖపట్నం, ఆగస్టు-16 :- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన బడి, నాడు-నేడు కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీ, విధ్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంకొరకు పాఠశాలలో పరిశుభ్రత నిరంతర ప్రక్రియగా చేపట్టాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. సోమవారం ఆమె 4వ జోన్ డాబా గార్డెన్స్ లో ఉన్న ఎంజిఎం హై స్కూలు ను అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు తో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, తరగతులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కరోనా కారణంగా చాలా రోజుల నుండి పాఠశాలలు తెరవక పోవడంతో దుమ్ము, ధూళితో నిండి ఉండడాన్ని గమనించి, గత నెల రోజుల నుండి ఈ రోజు పాఠశాలలు తెరవబడునని తెలిసికూడా పాఠశాలలోని తరగతి గదులను శుభ్రం చేయంచకపోవడం పై, తరగతి గదులు ఈ విధంగా ఉంటే తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు ఏ విధంగా పంపిస్తారని ప్రధాన ఉపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి అందరి ఉపాధ్యాయులకు మెమోలు ఇవ్వవలసినదిగా అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావును మేయర్ ఆదేశించారు. తరగతి గదులను, బెంచీలను వెంటనే శుభ్రం చేయించాలని ఆదేశించారు. పాఠశాలల్లో అమలవుతున్న మనబడి, నాడు-నేడు పనులను పరిశీలించారు. పాఠశాలలు తెరిచిన మొదటి రోజు 380 మంది విద్యార్థులకుగాను 180 మంది విద్యార్థులు హాజరయ్యారని, 17మంది ఉపాధ్యాయులకుగాను అందరూ హాజరయ్యారని, మధ్యాహ్న భోజనం అక్షయ పాత్ర వారు అందిస్తున్నారని, ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షకు 66 మంది విద్యార్థినీ విధ్యార్థులు హాజరుకాగా, వారందరూ ఉత్తీర్ణులయ్యరని, అందులో 5గురికి 10 జి.పి.”ఏ”. గ్రేడ్ వచ్చిందని ప్రదానోపాధ్యాయులు మేయర్ కు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ వ్యాక్సినేషన్ వేయించుకున్నదీ, లేనిదీ మేయర్ ఆరాతీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థినీ విధ్యార్థులు అందరికీ పుస్తకాలు, యూనిఫార్మ్, బ్యాగులుతో కూడిన కిట్లు అందించాలని, పాఠశాలలో ప్రతి తరగతి బయట ఆవరణలో విద్యార్థులకు త్రాగు నీరు సదుపాయం కల్పించాలని, తరగతి గదులలో విజ్ఞానాన్ని పెంపొందించే మంచి శ్లోకాలు, సందేశాలను వ్రాయించాలని, విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించుటకు స్వాతంత్ర సమర యోధుల ఫోటోలు పెట్టాలని, కోవిడ్ నియమ నిబంధనలు పాటించే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించేలా చూడాలని ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. నగర మేయర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆన్లైన్ తరగతులు బాగున్నాయా, పాఠశాలకు వచ్చి చదువుకోవడం బాగుందా అని అడగగా, పాఠశాలకు వచ్చే చదువుకోవడమే బాగున్నదని పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జివిఎంసి స్కూల్సు సూపర్వైజర్ ఆర్. జి. ప్రభావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com